

ప్రతాప్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న కోమటిబండ గ్రామస్తులు

## వంటేరు ప్రతాప్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేత

గజ్వేల్, మార్చి 1: మహా శివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 8న రావాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి మండల పరిధిలోని కోమటిబండ గ్రామస్తులు ఆహ్వాన పత్రికను అందజేశారు. కొమటిబండ గుట్టపై ఉన్న సంగమేశ్వర ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్ పాల్గొన్నారు.

## సాగు వివరాలు అందించాలి

హుస్నాబాద్‌టౌన్, మార్చి 1: యాసంగిలో సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని హుస్నాబాద్ ఏఈవో శివరాం రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, వేరుశనగ తదితర పంటలను ఎంతమేరకు సాగుచేశారనే విషయాన్ని రైతులు సమాచారం ఇవ్వాలని సూచించారు. పంటలను అమ్ముకునేందుకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే సాగువివరాలను అందించి సహకరించాలని కోరారు.

కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్‌జీవోలు

## కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవోలు

సిద్దిపేట, మార్చి 1: సిద్దిపేట నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మిక్కిలినేని మనుచౌదరిని టీఎన్‌జీవోలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు బాగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఇప్పటికే జిల్లాను అన్నిరంగాల్లో ముందువరుసలో నిలిపిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రంరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, వినయ సుకుమారి, సుజాత, పోతుల సత్యనారాయణ, నగేశ్, నరేశ్, శ్రీధర్, సాయి, సుమన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు రైతులే బుద్ధి చెబుతారు

చేర్యాల: మేడిగడ్డకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట): మేడిగడ్డకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

- మేడిగడ్డకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, మార్చి 1: తెలంగాణ వరప్రదాయిని, జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టుపై నిత్యం విషం చిమ్ముతున్న కాంగ్రెస్ సర్కారుకు రైతులు బుద్ధి చెప్పడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం అన్నారు. చలో మేడిగడ్డ కార్యక్రమానికి చేర్యాల నుంచి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలిపోయారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ ఒక బరాజ్ మాత్రమేనని, కృంగిన పిల్లర్లకు మరమ్మతులు చేయకుండా రాజకీయాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. దేశంలో ఎన్నో ప్రాజెక్టులకు నిర్మాణ సమస్యలు వచ్చాయని, వాటిని అక్కడి ప్రభుత్వాలు మరమ్మతులు చేయించి సమస్యలను పరిష్కరించాయన్నారు. స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి రైతులకు కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయాలన్నారు. మేడగడ్డను మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చేర్యాల టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడురు బాలరాజు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, యూత్ ఇన్‌చార్జి అంజయ్య, యూత్ మండల అధ్యక్షుడు రాజేశ్‌గౌడ్, నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, సిద్ధిరాములు, చింతల పరశురాములు, గిరిధర్, తాండ్ర సాగర్ ఉన్నారు.

**మద్దూరు, ధూళిమిట్ట మండలాల నుంచి...**

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 1: కాళేశ్వరం ప్రాజెక్టు పరిశీలనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మద్దూరు, ధూళిమిట్ట మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. వీరిలో బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోశ్‌కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, కురుమ సంఘం మండల అధ్యక్షుడు బర్మ రాజమల్లయ్య, నాయకులు బొల్లు చంద్రమౌళి, సుందరగిరి పరశురాములు, ఊట్ల రవీందర్‌రెడ్డి, పురుషోత్తం, పేర్ని రాజు, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను పెనాల్టీపై 90 శాతం వడ్డీ మాఫీ

సిద్దిపేట కమాన్, మార్చి 1: సిద్దిపేట పట్టణ ప్రజలకు మార్చి 2023 వరకు గల ఆస్తి పన్ను బకాయిలపై పెనాల్టీ నుంచి 90 శాతం వడ్డీ మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి తెలిపారు. ఈ అవకాశాన్ని బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 90 శాతం రాయితీ పొందుతూ 10 శాతం పెనాల్టీతో 31 మార్చి 2024 లోపు పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఇంటింటా పైలేరియా సీజనల్ సర్వే

గజ్వేల్, మార్చి 1: మండల పరిధిలోని సింగాటంలో ఇంటింటా పైలేరియా సీజనల్ సర్వేను గురువారం రాత్రి 8గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పైలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య మాట్లాడుతూ పైలేరియా సంబంధిత రోగకారక క్రిములు ఏమైనా వ్యాప్తి చెందుతున్నయా అని తెలుసుకునేందుకు సర్వే చేపట్టినట్లు తెలిపారు. ఇంటింటికీ తిరిగి మురికి కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలను నివారిస్తే అనేక రకాల వ్యాధులు దూరమవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సుమారు 300మంది నుంచి రక్తం శాంపిల్స్ సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రమేశ్, శ్రీనివాస్, వాసుదేవ్, నాగరాజు పాల్గొన్నారు.

## దుండగులను శిక్షించాలి

కొమురవెల్లి, మార్చి 1: సిద్దిపేట జిల్లా బక్రి చెప్యాలలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కొమురవెల్లి మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తడక లింగమూర్తి, మండలాధ్యక్షుడు మంకాల నాగేశ్, కొమురవెల్లి పట్టణ అధ్యక్షుడు మంకాల శంకర్‌లింగం, రవికంటి సత్యనారాయణ, జైన నరేశ్, మంకాల ప్రసాద్, అంబడిపల్లి నాగరాజు, కాపర్తి మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

# పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- సీఎస్ శాంతి కుమారి

సిద్దిపేట అర్బన్, మార్చి 1: ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్ పరీక్షలతో పాటు వచ్చే పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి డీజీపీ, ఉన్నతాధికారులతో కలిసి ఇంటర్, పదో తరగతి పరీక్షలు, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్లు, సీపీలు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. అర్హులకు ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు అందేలా చర్యలు చూడాలన్నారు. ఎంపీడీఓ కార్యాలయం, మున్సిపాలిటీల్లో అవసరమైన ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కాన్ఫరెన్స్‌లో జిల్లానుంచి కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, సీపీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మనుచౌదరి, సీపీ అనురాధ, ఇతర అధికారులు

ఘటనా స్థలిని పరిశీలిస్తున్న పోలీసులు

## ఘోర రోడ్డు ప్రమాదం

**బైక్‌ను ఢీకొట్టిన లారీ: ఇద్దరు దుర్మరణం**

తొగుట, మార్చి 1: బైక్‌ను లారీ ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన తొగుట మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మల్లన్నసాగర్‌లోని కేఎన్ఆర్ కంపెనీలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజయ్(22), విద్యాసాగర్(22), సచిన్‌కుమార్ సెక్యూరిటీలుగా పనిచేస్తున్నారు. ఉదయం డ్యూటీ ముగిసిన తర్వాత ముగ్గురు సరుకుల కోసం బైక్‌పై తుక్కాపూర్ నుంచి తొగుట వైపునకు వస్తున్నారు. మార్గ మధ్యలో ఎదురుగా అతివేగంగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో అజయ్, విద్యాసాగర్ అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్ర గాయాలపాలైన సచిన్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం సిద్దిపేట ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. విద్యాసాగర్ తమ్ముడు పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

# విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

- కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి

సిద్దిపేట అర్బన్, మార్చి 1: ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు ఇతరత్రా అన్ని వసతులు కల్పించాలన్నారు. పరీక్ష గదిలోకి వెళ్లేలా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సెల్ ఫోన్, ఇతర వస్తువులు పరీక్షా కేంద్రంలోకి తీసుకెళ్లకుండా పకడ్బందీగా బాలబాలికలను వేర్వేరుగా తనిఖీ చేయాలన్నారు. జిల్లాలోని ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రతి సెంటర్‌ను విజిట్ చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ మనుచౌదరి అన్నారు.



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

**ఇంగ్లిష్ పరీక్షకు 94 శాతం హాజరు**

జిల్లాలో శుక్రవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లిష్ పరీక్షకు 10,875 మంది విద్యార్థులకు 10,215 మంది హాజరయ్యారు. ఇందులో 8,077మంది జనరల్ విద్యార్థులకు 7,757మంది హాజరుకాగా, 320 మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో 96శాతం హాజరు నమోదైంది. 2,798 మంది ఒకేషనల్ విద్యార్థులకు 2,458 మంది హాజరయ్యారు. 340 మంది గైర్హాజరు కావడంతో 88శాతం హాజరు నమోదైందని, పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సూర్యప్రకాశ్ తెలిపారు.

# కాంగ్రెస్ వచ్చి కష్టాలు తెచ్చింది

- భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

చేర్యాల/కొమురవెల్లి, మార్చి 1: అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టిందని భువనగిరి మాజీ ఎంపీ, బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బీజేపీ విజయ సంకల్పయాత్ర శుక్రవారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం నుంచి బీజేపీ నేతలు ప్రారంభించారు. బూర నర్సయ్యగౌడ్ పార్టీ నాయకులతో కలిసి మల్లన్నను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చేర్యాల, కొమురవెల్లి మండల కేంద్రాల్లో బీజేపీ యూత్ నాయకులు నిర్వహించిన బైక్ ర్యాలీలో నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే పంటపొలాలు ఎండిపోయాయని, భూగర్భజలాలు అడుగంటాయన్నారు. చాలా మంది రైతులకు ఇప్పటికీ రైతుబంధు అందలేదన్నారు. వచ్చే ఆరు నెలలో ప్రజలు చింతబరిగెలు పట్టుకొని కాంగ్రెస్ నాయకులను తరిమికొడతారన్నారు. జనగామ నుంచి దుద్దెడ వరకు చేర్యాల మీదుగా కొనసాగుతున్న జాతీయ రోడ్డు నిర్మాణ పనులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమాలలో బీజేపీ సిద్దిపేట, జనగామ జిల్లా అధ్యక్షులు జి.మోహన్‌రెడ్డి, దశమంతారెడ్డి, ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, మహిళా జిల్లా అధ్యక్షురాలు ఉమారాణి, నాయకులు బూరుగు సురేశ్‌గౌడ్, బైరవభట్ల చక్రధర్, కూరెళ్ల రాజుగౌడ్, సురేశ్‌గౌడ్, సత్యవర్ధన్, బాల్‌నర్సయ్య, దండ్యాల లక్ష్మారెడ్డి, నాగరాజు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన తప్పనిసరి

ములుగు, మార్చి 1: ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలని డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం ములుగులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ములుగు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొంత భాగాన్ని తప్పక సేవింగ్స్‌కి కేటాయించాలని సూచించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ ఫీల్డ్ ఆఫీసర్ నర్సింలు, పీఏసీఎస్ కార్యదర్శి రమేశ్‌బాబు, పాఠశాల ఇన్‌చార్జి అమర్‌నాథ్‌రావు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణ

సిద్దిపేట అర్బన్, మార్చి 1: కలెక్టరేట్‌లో శుక్రవారం తెలంగాణ ఆత్మ స్టాఫ్ డైరీని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టాసా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిచరణ్, సభ్యులు శ్రీనివాస్, సందీప్ యాదవ్, దిలీప్, మణికంఠ సాయి, ఆశ్లేష, భవాని, అరుంధతి పాల్గొన్నారు.

# అన్నమ్మకు జాతీయ అవార్డు

చేర్యాల, మార్చి 1: పట్టణానికి చెందిన కర్రోల్ల అన్నమ్మ జాతీయ అవార్డుకు ఎంపికైంది. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అన్నమ్మకు బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషన్ అవార్డుకు శుక్రవారం ఎంపిక చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవలకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డులు అందజేస్తున్నారు. ఈక్రమంలోనే అన్నమ్మకు అవార్డు లభించింది. ఏపీలోని తిరుపతిలో త్వరలో జరిగే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్‌లో అన్నమ్మ అవార్డు అందుకోనున్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

చింత కుమార్

తొగుట, మార్చి 1: అప్పుల బాధ తట్టులోలేక మండల కేంద్రానికి చెందిన చింత కుమార్(39) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. గతంలో వ్యవసాయంలో నష్టం రావడంతో అప్పుచేసి వరికోత మిషన్, డీసీఎం కొనుగోలు చేశాడు. వాటితో కూడా లాభాలు రాకపోవడంతో మనస్థాపానికి గురయ్యాడు. శుక్రవారం కూలికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. గ్రామ శివారులోని చెరువు కట్టపై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు. కుమార్‌కు కుమార్తె అక్షయ, కుమారుడు అభిలాష్ ఉన్నారు.

## పచ్చదనాన్ని కాపాడుకోవాలి

సిద్దిపేట, మార్చి 1: మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి అన్నారు. హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్ వద్ద మొక్కలకు నీరు పట్టారు. కార్యక్రమంలో హరిత హారం అధికారి ఐలయ్య పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

తొగుట, మార్చి 1: విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మిరుదొడ్డి ఎస్సై పరశురాములు ఆకాంక్షించారు. గోవర్ధనగిరి గ్రామ పంచాయతీ మధిర గ్రామం ముత్యంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కంతుల లక్ష్మణ్, బాలిక హెల్ప్ లైన్ ఆఫీసర్ లక్ష్మణ్, రామేశ్వర్‌రెడ్డి, అశోక్, శ్రీనివాస్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సు పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

గజ్వేల్‌అర్బన్, మార్చి 1: గజ్వేల్ ప్రభుత్వ దవాఖానలో స్టాఫ్‌నర్సు ఉద్యోగానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్ తెలిపారు. గజ్వేల్ దవాఖానలోని నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్సు 1) పోస్టుకు జీఎన్ఎంగా ఐదేండ్ల అనుభవం లేదా హెచ్ఐవి/ఎయిడ్స్ ఫీల్డ్‌లో సంవత్సరం అనుభవం గల బీఎస్సీ నర్సింగ్‌తోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 15రోజుల్లో గజ్వేల్ దవాఖానలోని తమ కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## అభివృద్ధి పనుల రద్దు హేయమైన చర్య

బెజ్జంకి, మార్చి 1: మండలంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ వచ్చాక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రూ.5.31 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను రద్దు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి ఆరోపించారు. మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు అప్పటి మంత్రి హరీశ్‌రావు రూ.25 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేశారని, వీటితో అభివృద్ధి పనులు చేపడుతుండగా ఎమ్మెల్యే కవ్వంపల్లి 62 అభివృద్ధి పనులకు సంబంధించి నిధులను రద్దు చేయడం బాధాకరమన్నారు. మండలాభివృద్ధికి సహకరించాల్సిన ఎమ్మెల్యే నిధులను రద్దు చేయడం ఏంటని ప్రశ్నించారు. రద్దు చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## స్వయంకృషితో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

- పోటీ పరీక్షల్లో తిర్మలాపూర్ యువకుడి ప్రతిభ

నీరుడి నరేశ్

రాయపోల్, మార్చి 1: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చందిన యువకుడు నీరుడి నరేశ్‌ను ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు వరించాయి. గ్రామంలో సెలవుల సమయంలో తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సాయం చేస్తూనే పీజీ, బీఈడీ పూర్తి చేశాడు. ఉద్యోగ నియామక పరీక్షలకు సొంతంగానే ప్రిపేరయ్యారు. గతేడాది ఆగస్టులో నిర్వహించిన గురుకుల పీజీటీ, జేఎల్ బాటనీ విభాగంలో ర్యాంక్ సాధించారు. తమ కుమారుడికి ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో నరేశ్ తల్లిదండ్రులు సాయిలు, సులోచన, సోదరుడు సురేశ్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు, అభినందించారు.

## 'పీఎం విశ్వకర్మ యోజన'పై అవగాహన

సిద్దిపేట అర్బన్, మార్చి 1: సిద్దిపేట పట్టణంలోని వయోలా గార్డెన్‌లో శుక్రవారం పీఎం విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటి విడతలో రూ.లక్ష, రెండో విడతలో రూ.2 లక్షలు అందిస్తారని, ట్రైనింగ్ సమయంలో రోజుకు రూ.500 చెల్లిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అడిషనల్ డైరెక్టర్ దశరథం, జిల్లా అధికారులు జయదేవ్ ఆర్యా, దేవకీదేవి, సరోజ, ఎల్‌డీఎం సత్యజిత్ పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి

చేర్యాల, మార్చి 1: ఎమ్మార్పీఎస్-టీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భూమిగారి రాజేందర్ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగితే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్రోల్ల ఎల్లీషా, భూమిగారి దామోదర్, చుంచు యాదగిరి, ఎర్రోల్ల రమేశ్, పంగ సిద్దులు, భూమిగారి భిక్షపతి, అనిల్, విష్ణు, తిరుపతి పాల్గొన్నారు.

చేర్యాల: నివాళులర్పిస్తున్న నాయకులు

సిద్దిపేట అర్బన్: మాదిగ అమరవీరులకు నివాళి అర్పిస్తున్న నాయకులు

**సిద్దిపేట పట్టణంలో...**

సిద్దిపేట అర్బన్, మార్చి 1: సిద్దిపేట పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో శుక్రవారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్య సాధనలో జరిగిన పోరులో భాగంగా మరణించిన మాదిగ అమరవీరులకు మార్చి 1న సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పీఎస్ నాయకుడు కొలిమి మల్లేశం తెలిపారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించి అమరవీరుల ఆశయాన్ని నెరవేరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బింగి పవన్‌కళ్యాణ్, యాదగిరి, ప్రశాంత్, తిరుపతి, స్వామి పాల్గొన్నారు.

**గజ్వేల్ పట్టణంలో...**

గజ్వేల్‌అర్బన్, మార్చి1: ఎస్సీ వర్గీకరణ సాధనే మాదిగ అమరులకు అసలైన నివాళి అని ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు మైసరాములు మాదిగ అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అంజనేయులు శ్రీహరి చిందు, మహేశ్, రవిమోచి, సుధాకర్, అశోక్, ప్రశాంత్, వేణు, కరుణాకర్, రాజు, ప్రసాద్, సురేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

**ధూళిమిట్టలో..**

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 1: ధూళిమిట్ట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు విద్యార్థులతో కలిసి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సుందరగిరి భాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగులపల్లి రాములు, చిలుక వెంకటయ్య, మాజీ సర్పంచ్ గద్దల చంద్రయ్య, నాయకులు గద్దల మహేందర్, పోతరాజు కనకయ్య, ముంగి బాలరాజు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి

తొగుట, మార్చి 1: దుబ్బాక నియోజకవర్గంలోని మండలాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ